# ఈడిగలు బలిజలు కారు

ఈవిషయమును విమర్శింపకుండిన ఈచరిత్ర కొన్ని చిక్కుల కాస్పదమగును. అందుచే నిప్పుడే ఈవిషయ విమర్శనముజేసి సందేహమును వాపి యుత్తర గ్రంథము నుపక్రమించెదము.

ఉభయ గోదావరీ జిల్లాలయందును, కృష్ణాజిల్లాయందు కొంత వఱకును, తదితరములగు నుత్తర జిల్లాలలో కొన్ని ప్రదేశముల యందును కల్లుగీయువారు సెట్టిబలిజ యని తమజాతిని చెప్పుకొనుట వాడుకయైయున్నది. వారు మద్రాసు రాష్ట్రమందలి యితర జిల్లాలయం

దును, మైసూరు రాష్ట్రమందంతటను, ఈండ్ర, గౌడ, గవర, ఈడిగ, గమళ్ల, శానారు లేక నాడారు కులములగు పేర్లతో పిలువబడుచున్నారు. కల్లు గీయుట, తాటిబెల్లము, ఈతబెల్లమును తయారు చేయుట వారివృత్తి. కనుక వారెంతమాత్రము బలిజ సంఘమునందు చేరజాలరు. పైనచెప్పబడిన ఉత్తర జిల్లాలయందుగాక కొన్ని చోట్లతప్ప దక్షిణ జిల్లాలయందెచ్చటను, వారిని శెట్టిబలిజలని యనరు - వారు కూడ చెప్పుకొనరు. మఱియు వారెట్లు ఈపేరు పెట్టుకొనినను ఆచార వ్యవహారములందును, ముఖ్యముగ వృత్తియందును భిన్నులగుటచే బలిజ సంఘమునందు కలియజాలరు.

మద్యసంపాదన విక్రయములవంటి నీచవృత్తిగలవారు తమ్ము 'బలిజ' లమని చెప్పుకొనుట చేతనే కాపు తూర్పు, పడమటిగోదావరి; కృష్ణ, గుంటూరు జిల్లాలలో నివసించు బలిజలు తాము నిజముగ బలిజలయ్యు బలిజజాతీయులమని చెప్పుకొనుటకు వెనుకంజ వేయుదురు. కావున నేవారు తెలగ, కాపు, ఒంటరి కులములగు పేళ్ళను దమ కుల వాచకములుగ వాకొనెదరు. దక్షిణ రాష్ట్రమందంతటను బలిజలు, శెట్టిబలిజలమనియు, బలిజశెట్టులమనియు చెప్పుకొనుచుందురు. నెల్లూరు జిల్లాయందును, రాయలసీమ జిల్లాలయందును, దక్షిణాపు జిల్లాలయందును, (మద్రాసు, తమిళదేశములతో సహా) కాపు అనిన రెడ్డికులజులకు అన్వయించును గాని, బలిజకులజులకు అన్వయించదు. దేశాచారమే దీనికి గారణమని గ్రహింపనగును.

గవరలు శెట్టి బలిజలమని చెప్పుకొనుటకు ఈక్రింది విషయము హేతువుగానుండ వచ్చును.

ఎట్లనగా:- బలిజలయొక్క 'మహానాటికట్టుబాటు' లో చేరిన కులములలోని వారందఱును ఒక్కొక్కప్పుడు శెట్టి బలిజలమని చెప్పి

కొనుట యాచారము. బలిజల కట్టుబాటులోని కులములకు దాము చెందుదుమని సూచించుటకే వారట్లు చెప్పికొందురు.

ఏవిధముగ శైవమతము పుచ్చుకొనిన ప్రతికులజుఁడును తాను శైవుఁడననియు, వైష్ణవమతమును స్వీకరించిన ప్రతికులజుఁడును తాను వైష్ణవుఁడననియు జెప్పికొనుచున్నాఁడో- ఆవిధముగనే, బలిజ కట్టు [మతము] లోఁ చేరిన గవరజాతీయులు కూడ తమ్ము సెట్టి బలిజలమని చెప్పికొనును. శైవ వైష్ణవ శబ్దములను నీచ జాతీయులు వాడుకొనినంత మాత్రమున నెట్లు శైవులగు ఆరాధ్య బ్రాహ్మణులకును, రామానుజ మతస్థులగు శ్రీవైష్ణవబ్రాహ్మణోత్తములకును, గౌరవ హానిలేదో- యట్లే, గవరలు బలిజ శబ్దమును వాడుకొనినంతనే బలిజ వారికిని నీచత్వమాపాదింపఁబడఁజాలదు. వారాపేర్లు పెట్టుకొనుటచే ఈకులములో గలియనుజాలరు. కావున గవరలు సెట్టి బలిజలమని జెప్పికొనినంతనే బలిజలకు ఎవ్విధమగు గౌరవభంగము కలుగదు.